# అమ్మ అన్న పదానికి అర్థం తెలుసుకో!

రచన; శ్రీమతి పి. డి. భవాని

'అమ్మా,...తమ్ముడు ఉత్తరం రాశాడు.' అన్నాడు కృష్ణ, చిరాకుపడ్తూ....

'ఏమని రాశాడు నాయనా, నన్ను ఎప్పుడు తీస్కెళ్తాడు' అడిగింది. ఆత్రంగా కాంతమ్మ,...

'రామానికి ఆ ఊరినుండి ట్రాన్స్‌ఫర్ అయ్యేట్లుగా ఉందిట. నిన్ను తీస్కెళ్ళడానికి వీలుపడదనీ, ఇక్కడే ఉండమని నీ తిండిఖర్చు పంపిస్తానని వ్రాశాడు. తరువాత వీలునిబట్టి వస్తాడంట'...విసురుగా కుర్చీలోనుండి లేచాడు కృష్ణ...

-నీరసంగా కూలబడి పోయింది కాంతమ్మ. ఆమెకు దుఃఖం ఆగటంలేదు. చనిపోతూ తన భర్త చేసిన పొరపాటుకి తాను జీవితమంతా బాధపడాలి. 'ఎన్ని పాట్లు వచ్చాయి. భగవాన్' నేనేం తప్పుచేశాను? నాకెందుకీ శిక్ష' కుమిలి పోయింది. కాంతమ్మ భర్త పోయి ఆరు సంవత్సరము అయింది.

కాంతమ్మకు చాలాకాలందాకా సంతానం కలగలేదు. ఎన్ని పూజలు, వ్రతాలు, ఉపవాసాలు, ఎన్ని చేసిందో. ఆ భగవంతునికే తెలియాలి. ఆ తరువాత తన పూజ, ఫలించి. ఏడాది తేడాలో కృష్ణ, రామం, పుట్టేరు. అప్పుడు తను ఎంత ఆనందించిందో...క్రింద కాలుపెడితే అరిగిపోతారేమో అన్నంత అల్లారు ముద్దుగా పెంచింది. తన భర్త-పిల్లలకు, పెద్ద చదువులు ఎందుకు? అన్నా వినిపించుకోకుండా-

'నా తండ్రులకు సరస్వతీ యోగం ఉందండీ' అంటూ తమకు ఉన్న పొలంలోనే సగం అమ్మించి, పెద్ద చదువులు చెప్పించింది. ఆనాడు తాను అంతపట్టు పట్టకపోతే ఈ నాడు ఈ స్థితిలో ఉండవలసి వచ్చేదికాదు.

పెద్దవాడు కృష్ణ, ఎం.ఎ., ప్యాసయి గుంటూరు కాలేజిలో లెక్చరర్‌గా జాబ్ చేస్తున్నాడు.

రెండవవాడు రామం, బి.ఇ. హైదరాబాద్‌లో జూనియర్ ఇంజనీరుగా జాబ్ చేస్తున్నాడు.

ఆ రెండు సంసారలకు తాను ఒక బెడద అయిపోయింది.

తన భర్త పోతూ పోతూ కొడుకులిద్దరికీ తన్నుఅప్పచెప్పేదేకాని-తనకోసమని ఏమీ మిగల్చలేదు. అప్పట్లో తన కలాటి ఊహే లేక పోయింది. భర్తవద్ద కూర్చుని ఏడుస్తూ ఉంటే, ఆయన తన తల నిమురుతూ, 'పిచ్చిదానా ఎందుకే ఏడుస్తావు. మన బిడ్డలు మంచి పదవుల్లో వున్నారు. నిన్ను ఆదుకుంటారు. నాకాపాటి నమ్మకం ఉండబట్టే ఉన్న కొద్దిపాటి ఆస్థి వాళ్ళపేర వ్రాశేను.' అన్నారు నిట్టూరుస్తూ......

అప్పుడు కొడుకులు ఇద్దరూ ఎంతో వినయంగా... 'నాన్నా అమ్మకు ఏమాత్రం లోటు రానియ్యము, పువ్వుల్లో పెట్టి పూజిస్తాము అన్నారు రుద్ధకంఠంతో...

అవన్నీ నిజమని నమ్మింది, అమాయకురాలైన కాంతమ్మ.

ఇప్పుడు తెలుస్తోంది కొడుకులు తన్ని ఎన్ని పువ్వులతో పూజిస్తున్నారో;...కానీ తరుణం,మించిపోయింది. 'చేతులు కాలేక ఆకులు' పట్టుకుని ప్రయోజనం లేదు. తనకి ఇద్దరూ ఆరునెలలపాటు కృష్ణ తరువాత, ఆరు నెలలు రామం, తిండిపెట్టటం ఏర్పాటు చేసుకున్నారు. అంతకు మించి ఒక్కరోజు ఆలస్యమయినా బాధపడిపోతారు. కృష్ణ చిరాకంతా తన ఆరునెలల గడువు పూర్తి అయిందనే...ఇంతలో అటుగా వచ్చిన కాంతమ్మ పెద్దకోడలు అనసూయ.'మీకేం లోటువచ్చిందత్తయ్యా, అలానట్టింట కూర్చుని ఏడవడం, నలుగురూ చూచి నన్ను ఆడిపోసుకోడానికా? ధుమధుమలాడుతూ వెళ్ళిపోయింది.

'హు...అనసూయ ఎలా మారిపోయింది.' కాంతమ్మ అన్నకూతురు మేనకోడలు, మనలో కలిసినపిల్ల అని కోడుక్కిచేసుకుంది. మొదట్లో ఎంతో అన్యోన్యంగా ఉండేది. కృష్ణకి ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగపిల్లవాడు ఉన్నారు. రానురాను వాళ్ళనుకూడా దగ్గరకురానిచ్చేది. కాదు. 'నాన్నమ్మా' అంటున్నవాళ్ళని చూస్తుంటే తనకి జాలివేసేది.

రామానికి ఒక ఆడపిల్ల, భార్య సునీత, అధునిక భావాలుకల యువతి, పాతకాలపు ఆచారాలున్న అత్తగార్ని మొదటినుండీ అమడదూరాన్ని ఉంచేది. ఆ పసిపిల్ల 'నాన్నమ్మా నీ దగ్గరపడుకుంటా' అవివస్తే, 'ఛీ...వెధవ అలవాట్లు...నాకు నచ్చవు' అంటూ పిల్లను తీసుకుపోయి వేరే మంచంమీద పడుకోపెట్టేది. తను ఎంతో బాధపడిపోయేది. తను చిన్నప్పుడు, కృష్ణని, రామాన్ని చెరోప్రక్కగా తనతో పెట్టుకొనేది. రామం

ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడు కూడా అప్పుడప్పుడు తనదగ్గర పడుకునేవాడు. ఇప్పటికి ఎంతమార్పు వచ్చింది.

తనకి ఏమిఉంది అని వీళ్లు తనదగ్గరకు వస్తారు. 'వయసులో బిడ్డలు, వృద్ధాప్యంలో డబ్బు' ఉండాలిట. తన దగ్గరున్న ఒకటిరెండు నగలు. అనసూయా, అత్తయ్యా; అంటూ నగలు పోయాయి. 'పిల్లలుకు ఇవి బావుంటాయి నాకు ఇవి బావుంటాయి.' అంటూ స్వాధీనం చేసుకుంది. ఇంక తనకు మిగిలిందేమిటి? తన గతేమిటి? 'బెల్లంచుట్టూ చీమలు చేరినట్లు' తనకి అని ప్రత్యేకంగా ఉంటే వాళ్లు తన్ను ఇంత నిర్లక్ష్యం చూసేవారు కాదేమో; తనచుట్టూ తిరిగేవారు. ఈ నగ్నసత్యం చాలా ఆలస్యంగా తెలుసుకున్నాను అని కుమిలిపోతోంది కాంతమ్మ!...

కన్నీటి పొరల మధ్య అస్పష్టంగా ఎవరిదో ఆకారం లీలగా ఉంది.

'పిన్నిగారూ...కులాసానా?' అన్న పిలుపు వినబడింది.

'నువ్వా..పార్థసారధీ...ఎన్నాళ్లయిందో నిన్ను చూచి. అమ్మవాళ్లు కులాసానా?' అంది కాంతమ్మ రాని నవ్వు తెచ్చుకుంటూ...

'ఓరి! సారధి నువ్వురా ఎప్పుడొచ్చావు.? ఏమిటి విశేషం? ఏంపని మీద వచ్చావు?' ప్రశ్నల వర్షం కురిపించాడు కృష్ణ, మందహాసంగా...

'ఓరే! కృష్ణా, అన్ని ప్రశ్నలూ నువ్వే వేస్తే ఎలా సమాధానం చెప్పనురా. మేమున్న యింటివాళ్ళబ్బాయి పెళ్లయిందిలే పిల్లది విజయవాడ. అక్కడకు పెళ్లికి వచ్చాను, గుంటూరు దగ్గరేకదా ఒకమాటు మిమ్మల్ని చూసి పోదామని వచ్చాను' అన్నాడు కాఫీతాగుతూ...

'పోనీ నాయనా మామీద ఆ మాత్రం అభిమానముంచి వచ్చావు అంతే చాలు' అంది కాంతమ్మ. సారధి భక్తి గౌరవాలకు అబ్బురపడ్తూ......

'అదేమిటండీ పిన్నిగారూ అలా అంటారు. బాబాయిగారు చేసిన మేలు మేము మరచిపోతామా! అమ్మ ఎప్పుడూ మిమ్మల్ని తలుస్తూనే ఉంటుంది. మీరు వస్తానంటే నన్ను తీసుకురమ్మంది కూడా......ఆవిడకి మిమ్మల్ని చూడాలని ఉందిట. నేను ఉండేది తిరుపతిలోనే కదా! ఏడుకొండలవాడిని దర్శించుకొన్నట్లు ఉంటుంది. ఏమంటారు?

సారధీ, కృష్ణ, క్లాస్‌మేట్స్. వారిద్దరిమధ్య మంచి స్నేహం ఉంది. అలాగే సారధి తల్లి సుబ్బమ్మ, కృష్ణ తల్లి కాంతమ్మ, కూడా మంచిస్నేహంగా ఉండేవారు. పిల్లలు ఉద్యోగాలవల్ల తలోదారి అయ్యింది.

కాంతమ్మకు వెళ్ళాలనే ఉంది. కొడుకు ఏమంటాడో అని ఆలోచిస్తోంది. ప్రస్తుత పరిస్థితిలో, ఆమె మనసుకు ప్రశాంతత కావాలి. సుబ్బమ్మగారికి తనంటే ఎంతో ఆదరణ అప్యాయత ఉన్నాయి. కృష్ణ ఏమన్నా అననీ అడుగుతాను అనుకుంది.

'ఏంరా, కృష్ణా, ఒకమారు తిరుపతి ఆ ఏడుకొండలవాడిని దర్శించుకున్నట్లు ఉంటుంది వెళ్ళివస్తాను.' అంది. తన ఆరాటాన్ని బయటకు వ్యక్తం చెయ్యకుండా......

'అలాగే! వెళ్లమ్మా 'మళ్లీరాకు! నిన్నెప్పుడయినా ఎక్కడికీ వెళ్లవద్దని శాసించినా? అన్నాడు సారధి ముందర తన ప్రజ్ఞచాటుకుంటూ......ఇంట్లోంచి వెళ్తే చాలు అని చూస్తున్న అనసూయ, ఏమీ అనలేదు.

కాంతమ్మ తెల్లబట్టలు రెండు, సంచీలో కుక్కుకుని, సారధి వెంట బయలుదేరింది తన అడుగు ఇవతల పడగానే తలుపులు బిగుసుకున్నాయి.

తనకు పెట్టే తిండి వీళ్లకు బరువయింది కాబోలు,

ఇదిగో...
మీకు హాయినిచ్చే
'బ్రైట్‌లుక్ బ్రేసరీస్'




తయారించువారు
Bright Look Brassieres Co.,
14-A, Raja St., : : TIRUPUR-4.

అక్కడకీ, ఆవిడ భర్త పోయిన దగ్గరనుంచీ ఒంటి పూట భోజనం, సాయంత్రం ఫలహారం చేసేది. అదయినా ఒకరోజు తింటే నాలుగురోజులు తినేదికాదు, తినమని ఎవ్వరూ అనేవారు కాదు. కళ్లు తుడుచుకుంది కాంతమ్మ.

'పిన్నిగారూ ఏడుస్తున్నారా?' అడిగాడు సారధి కంగారుగా...

'అబ్బే! ఏం లేదు బాయనా; కంట్లో నలకపడితేనూ, అబద్ధమాడింది' కాంతమ్మ.

'అమ్మా, చూడు ఎవరొచ్చారో, బిగ్గరగా అరచాడు సారధి. ఆ పిలుపుకి, కూర తరుగుతున్న సుబ్బమ్మ-స్నానానికి వెళ్తున్న కమల, స్కూలుకని తయారవుతున్న పిల్లలు, బిలబిలమంటూ వచ్చారు.

'వచ్చావా, కాంతం' అంటూ కౌగిలించుకొంది సుబ్బమ్మ.

'అదృష్టమంటే నీదేనే' సుబ్బమ్మక్కయ్యా అంది కాంతమ్మ ఆనందంగా... పిల్లలు 'మామ్మగారు' అంటూ తన్నిచుట్టూ ముట్టేరు, 'అత్తయ్యగారూ బాగున్నారా' ఆప్యాయంగా పలకరించింది, కమల ఇల్లంతా ఆనందానురాగాలతో నిండిపోయింది. వాళ్ళ ఆదరణలో రోజులు త్వరగానే గడిచాయి కాంతమ్మకి. సారధి సుబ్బమ్మకి ఒక్కడే కొడుకైనా తల్లి అంటే ఎంత భక్తి గౌరవాలు ఉన్నాయో చూచింది.

కాంతమ్మవచ్చి నెలరోజులు గిర్రునతిరిగాయి. సంతోషంగా ఉంటే రోజులు తొందరగానే గడుస్తాయి అనుకుంది కాంతమ్మ. ఈలోపల ఇద్దరు కొడుకులలోను ఎవ్వరూ ఉత్తరాలు రాయలేదు, ఎంతకాలమని పరాయి పంచన ఉంటాను. కొడుకులంటూ ఉన్న తరువాత కష్టమోనిష్ఠూరమో పడిఉండాలితప్పదు మరి;అనుకున్న-కాంతమ్మ, 'ఇంకనే వెళ్తాను. సుబ్బమ్మక్కయ్యా, ఈ రాత్రి బండికి సారధి కూడా తీసుకని' అంది. తింటూన్న అన్నాన్ని కలుపుతూ...ఆమెకు అన్నం సహించలేదు కళ్లుధారాపాతంగా వర్షిస్తున్నాయి.


'ఊరుకో, కాంతం, ఏడవకు, సారధి సాకంతా చెప్పాడు: కృష్ణ, రాముం, ఇంత అన్యాయానికి తయారవుతారని ఎప్పుడూ అనుకోలేదు. సంగతి తెలిసే సారధిని పంపేను కొన్నాళ్లపాటు మావద్ద ఉంటావని. పెళ్ళి అని అబద్ధమాడేడు. నీకోసం వచ్చి నిన్ను తీసుకువస్తే నీ కొడుకులు అపార్థం చేసుకోవచ్చు అంది సుబ్బమ్మ అనునయంగా...

'నిజంగానా' సుబ్బమ్మక్కయ్యా, నీ ఋణం ఎలా తీర్చుకోగలను?' అంటూ ఆశ్చర్యపోయింది.

ఇదిగోనండీ 'పిన్నిగారూ ఒకసారి మాకు అప్పుగా ఇచ్చిన 8 వందలు.'అంటూ కాంతమ్మకు ఇవ్వబోయాడు.

'ఇప్పుడువద్దు' అన్న కాంతమ్మ, ఏమనుకుందో డబ్బు తీసుకుంది. ఎవరు చెప్పినా వినకుండా ప్రయాణమయింది. సారధిలో కాశీకి టిక్కట్టు కొనమని చెప్పింది. మొదట ఆశ్చర్యపోయినా తరువాత తేరుకుంది సుబ్బమ్మ 'సరే! కాంతం నీకు, కాశీవెళ్లాలని ఉంటే వెళ్లు. కాని ఒకటి గుర్తుంచుకో!ఏదో ఒకనాటికి నీ కొడుకులు నిన్నుతలుచుకుంటారు. 'అమ్మ.' అన్నపదానికి అర్థం తెలుసుకునే రోజు వస్తుంది అంటూ చంతన సంచీతో ముందుకు సాగిపోతున్న కాంతమ్మను చూస్తూ నిలబడింది.


బనియన్లకు ప్రసిద్ధిచెందిన పేరు "ఆర్. కె. జి."




మీరు బనియన్లను కొనేటప్పుడు
దానిమీద
ఆర్. కె. జి.
గుర్తున్నదా అని గమనించండి.
ఎందుకనగా :—చక్కని అల్లిక, సరైన కొలత, తక్కువ ధర వీటికి ప్రసిద్ధిచెందినది.
:తయారించువారు:
**R. K. G. KNITTING Co.,**
16, Universal Road : : TIRUPUR-1.